క్లుప్తంగా

నేటి నుంచి హోం ఓటింగ్

చీరాల టౌన్: ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు మంగళవారం, బుధవారం రెండు రోజుల పాటు సార్వత్రిక ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగంకు దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు హోం ఓటింగ్ నిర్వహిస్తున్నామని నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో జి.సూర్యనారాయణరెడ్డి తెలిపారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్లు విధిగా వారి నివాస గృహాల్లో అందుబాటులో ఉండాలన్నారు. నియోజకవర్గంలో హోం ఓటింగ్‌కు ఆరు బృందాలను ఏర్పాటు చేశామని ఆర్వో తెలిపారు. హోం ఓటింగ్ దరఖాస్తు చేసుకున్న ఓటర్లు అందరు అందుబాటులో ఉండాలని సూచించారు.

టీడీపీలో ఉన్న వారికే మళ్లీ కండువాలు

బల్లికురవ: ఎల్లో మీడియాతో ఎమ్మెల్యే, ఉప్పుమాగులూరు గ్రామ టీడీపీ నేతలు జత కట్టి టీడీపిలో కొనసాగుతున్న వారినే వైఎస్సార్ సీపీకి గుడ్ బై కొట్టి సైకిల్ ఎక్కారని దుష్ప్రచారం చేశారని ఉప్పుమాగులూరు గ్రామ సర్పంచ్ పసుమర్తి మహాలక్ష్మమ్మ, బాపట్ల జిల్లా వైఎస్సార్ సీపీ ప్రధాన కార్యదర్శి కల్లి అంజనీ ప్రసాదరెడ్డి సోమవారం తెలిపారు. ఆదివారం ఉప్పుమాగులూరు గ్రామంలోని ఎస్సీ కాలనికి చెందిన జొన్నలగడ్డ రవి, బాబు, శ్రీను, ఒంటరి చిన్న, ఈశ్వరయ్య, కృపారావు, ఏసుబాబు, సంతయ్య, కోటేశ్వరరావు, నాగయ్య, మాణిక్యారావు, జంగ్రాజుపల్లి ప్రభుదాసు టీడీపీలో చేరారని కండువాలు కప్పారని, వీరంతా మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ గ్రామ నాయకులకు సంబంధించిన వారేనన్నారు. గత అసెంబ్లీ గ్రామ పంచాయతీ ఎంపీటీసి ఎన్నికల్లో టీడీపీ మద్దతు దారులకే ఓట్లు వేశారన్నారు. వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ విజయానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికైనా టీడీపీ నాయకులు తమ వక్ర బుద్ధిని మార్చుకోవాలని వారు హితవు పలికారు.

రెండు ఆటోలు ఢీ, ముగ్గురికి గాయాలు

మేదరమెట్ల: ముందు వెళ్తున్న ఆటోను వెనుక నుంచి వచ్చిన మరో ఆటో ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈప్రమాదం కొరిశపాడు-మేదరమెట్ల జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. అందిన సమాచారం మేరకు.. కొరిశపాడు నుంచి మేదరమెట్లకు నలుగురు ప్రయాణీకులతో ఆటో వస్తోంది. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన ఆటో ముందు వెళ్తున్న ఆటోను ఢీకొని ఆపకుండా అక్కడ నుంచి వెళ్లిపోయింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. గాయపడిన వారిలో కాలె వెంకటేశ్వర్లు, శివమ్మ, ఆదాము ప్రమాదం జరిగిన తరువాత ఆటో సైడులోని ఫెన్సింగ్‌ను ఢీ కొంది. గాయపడిన వారిని 108 వాహనంలో అద్దంకి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అద్దంకిలో పూర్తయిన పోస్టల్ బ్యాలెట్

అద్దంకి రూరల్: ఎన్నికల విధులు నిర్వహించేందుకు వెళ్తున్న ఉద్యోగులు తమ ఓటు వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సోమవారం ముగిసింది. అద్దంకిలోని ప్రకాశం ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం 886 మంది, సోమవారం 468 మంది ఓటు హక్కువినియోగించుకున్నారని ఆర్వో సునీల్ కుమార్ తెలిపారు.

చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరాలి


ఎమ్మెల్యే బలరాం సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరిన గిరిజన, దళిత నాయకులు


ఈపురుపాలెంలో ప్రచారంలో కరణం కుటుంబ సభ్యులు

- వైఎస్సార్ సీపీలో చేరిన కాంగ్రెస్ గిరిజన నాయకులు
- ప్రచారంలో దూసుకుపోతున్న కరణం కుటుంబ సభ్యులు

చీరాల టౌన్/వేటపాలెం: నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశాం.. కావునా ప్రతి ఒక్కరూ ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి చీరాలలో వైఎస్సార్ సీపీ జెండా ఎగరేసే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్రెద్దుల సురేష్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన గిరిజన, దళిత నాయకులు కాంగ్రెస్‌ను వీడి పార్టీలో చేరగా వీరికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే బలరాం మాట్లాడుతూ సుదీర్ఘకాలం రాజకీయ నేతగా పేరొందిన కర్రెద్దుల సురేష్, గిరిజన, దళిత నాయకులు వైఎస్సార్ సీపీలో చేరడం శుభ పరిణామమన్నారు. నిబద్ధతతో పనిచేసి పార్టీ బలోపేతానికి, మే 13న జరగనున్న ఎన్నికల్లో అసెంబ్లీ అభ్యర్థి కరణం వెంకటేష్, ఎంపీ అభ్యర్థిగా నందిగం సురేష్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని సూచించారు. కార్యక్రమంలో దేవరకొండ కోటేశ్వరరావు, దేవరకొండ శ్రీను, సుబ్బారెడ్డి, పద్మ, బాబు, సంజీవులు, శ్యాంబాబు, అంజి, కళ్యాణ్, లక్కీ, జగన్ తదితరులు ఉన్నారు.


ప్రచారంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

ఓట్లన్నీ ఫ్యాన్ గుర్తుకే అంటున్న ప్రజానీకం..

➤ సంక్షేమ పథకాలన్నీ తిరిగి అమలు కావాలంటే వైఎస్సార్ సీపీ చీరాల అభ్యర్థి కరణం వెంకటేష్‌ను ఎమ్మెల్యేగా గెలిపించే బాధ్యతమీ అందరిపైన ఉందని వైఎస్సార్ సీపీ అభ్యర్థి కరణం వెంకటేష్ సతీమణి కరణం గీత, శాంతిప్రియ, లల్లెమ్మ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం మండలంలోని కొత్తపేట పంచాయతీ పరిధిలో కరణం వెంకటేష్‌కి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలుకరించి ఈ ప్రభుత్వంలో పేద కుటుంబాలకు జరిగి మేలు, అభివృద్ధిని వివరించారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా కరణం వెంకటేష్‌ను, ఎంపీగా నందిగం సురేష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

➤ వేటపాలెం మండల కేంద్రంలో ఎస్‌బీహెచ్ రోడ్డు, వన్‌వే రోడ్డు, చిన్నబజార్ సెంటర్, సజ్జావారి వీధిలో వైఎస్సార్ సీపీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చీరాల అసెంబ్లీ అభ్యర్థిగా కరణం వెంకటేష్‌ను ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు సీతామహాలక్ష్మి, కరణం మురళీ, కంచి సాంబిరెడ్డి, పిన్నపు రెడ్డి శ్రీనివాసరెడ్డి, హెన్నా, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసగుప్తా, ధాకా రమణారెడ్డి, దివాకర్ కార్యకర్తలు పాల్గొన్నారు.


షాపులో ప్రచారం చేస్తున్న సుధారాణి, శాంతిప్రియ


కిరాణా షాపు వద్ద ఓటు అభ్యర్థిస్తున్న గీత

చీరాల టౌన్: మండలంలోని ఈపురుపాలెం మేజర్‌గ్రామ పంచాయతీలో కరణం వెంకటేష్‌కు మద్దతుగా కరణం గీత, గోరంట్ల సుధారాణి, శాంతి ప్రియలు ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలోని పద్మనాభునిపేట, నలభై ఇండ్ల కాలనీ, పురుగుల పేట, మార్కెట్ సెంటర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం చేసి ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రటరీ మల్లెల లలిత, 10వ వార్డు కౌన్సిలర్, క్లస్టర్-2 మహిళా అధ్యక్షురాలు గోలి స్వాతి, చీరాల మండల మహిళా అధ్యక్షురాలు శీలం వెంకటేశ్వరమ్మ, శేషులు, సుధాకర్, ఆనంద్, కుమార్, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ ఇశ్రాయేల్

అద్దంకి/పర్చూరు: కూటమి అమలుకు సాధ్యం కాని హామీలతో తయారు చేసిన కూటమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అని శాసన మండలి సభ్యుడు ఇశ్రాయేల్ విమర్శించారు. సోమవారం ఆయన వైఎస్సార్ సీపీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేశ్‌కు మద్దతుగా పట్టణంలోని 20 వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల వారితోపాటు ఉన్నత వర్గాలు బాగుపడాలంటే ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కావాలన్నారు. మతోన్మాద శక్తులతో కలసి కూటమి కట్టి మోసం చేయడానికి మరలా ప్రజల ముందుకు టీడీపీ వస్తోందన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరక్టర్ విజయ్‌కుమార్, శిరుమల సుధాకర్, దుడ్డు శేషగిరి, కౌన్సిలర్ కోటేశ్వరరావు, తొమ్మండ్రు ఆనందరావు, బేడ బుడగ జంగం నాయకులు, అల్లం అంజయ్య, చిరుపాటి సాయి, టీ రేమశ్, స్థానిక మహిళలు పాల్గొన్నారు. పర్చూరులో నియోజకవర్గ పరిశీలకుడు కల్లం సాయి గోపాల్, పర్చూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ కట్టా రత్నరాజు, దళిత నాయకులు దుడ్డు శేషగిరిరావు, బండి రాంబాబు, కేఇస్సాక్, విజయ్ కుమార్, విష్ణుమూర్తి, ఎం షాలేం, చిరుమల సుధాకర్ పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి మద్దతు తెలిపిన నాయకులు


టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలోకి చేరిన వారితో పానెం చినహనిమిరెడ్డి, మారం వెంకారెడ్డి

మేదరమెట్ల: టీడీపీ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీ లోకి చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. కొరిశపాడు మండలంలోని పమిడిపాడు గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి సోమవారం చేరారు. అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో బుట్టే కిషోర్‌కుమార్, బుట్టే ఆండ్రోస్, బుట్టే శాంసన్, పాలపర్తి మోహన్‌రావు, పాలపర్తి పూర్ణచంద్రరావు, మందా జేమ్స్, మందా కోటి, పాలపర్తి సుబ్బారావు ఉన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గం పార్టీ పరిశీలకులు మారం వెంకారెడ్డి ఉన్నారు.

సంతమాగులూరు (అద్దంకి రూరల్): మండలంలోని కుందుర్తి గ్రామ నాయకుడు గట్టరామారావు సోమవారం అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని కలిసి తన అనుచరులతో మద్దతు ప్రకటించారు. హనిమిరెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని తెలిపారు.

హనిమిరెడ్డికి జైకొట్టిన కొణిదెన యూత్ టీడీపీ

బల్లికురవ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముస్లింలకు ఇస్తున్న తోడ్పాటుకు ఆకర్షితులై యువత, మహిళలు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి గ్రామాల వారీగా చేరుతున్నారని ఆ పార్టీ అద్దంకి అసెంబ్లీ అభ్యర్థి పానెం చినహనిమిరెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా అంబడిపూడి గ్రామంలో కొణిదెన గ్రామానికి చెందిన 20 కుటుంబాలోని యూత్ టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరందరికి హనిమిరెడ్డితోపాటు గ్రామ స్థానిక నేతలు బుజ్జి ఆంజనేయులు, షేక్ జాన్ పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. పార్టీలో చేరిన వారిలోషేక్ మాలాలి, సుభాని, గౌస్, నజీర్‌బాషా, మీరావలి, దరియావలి, నాగూర్‌వలి, షరీఫ్, నజీర్ తదితరులు ఉన్నారు.


హనిమిరెడ్డిని కలిసిన కుందుర్తి గ్రామస్తులు


నరసింహారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కొరిశపాడు నాయకులు


వైఎస్సార్ సీపీలో చేరిన కొణిదెన ముస్లిం యూత్

మేదరమెట్ల: కొరిశపాడు గ్రామం జగ్జీవన్‌రావ్ కాలనీ వాసులు వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి సమక్షంలో టీడీపీని వీడి వైఎస్సార్ సీపీలో చేరారు.

పేదల పక్షపాతి సీఎం జగన్


భారీగా హాజరైన ప్రజానికానికి అభివాదం చేస్తున్న అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీ

ఇంకొల్లు (చినగంజాం): పేదల పక్షపాతి సంక్షేమ పథకాల సృష్టికర్త, అభివృద్ధి ప్రదాత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం రాష్ట్రానికి ఉందని పర్చూరు వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. మండలంలోని భీమవరం, పావులూరు గ్రామాలలో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం రాత్రి ఆయన పర్యటించారు. రెండు గ్రామాల్లో ప్రజలు ఆయన పూలు చల్లి, బాణ సంచా కాలుస్తూ డప్పు వాయిద్యాలతో యువకుల కేరింతల నడుమ ఘన స్వాగతం పలికారు. ముందుగా భీమవరం శివారులోని నాగుల పుట్ట, గ్రామంలోని ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద ఆయన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని వీధుల్లో వాహనంపై నుంచి ఓటర్లకు అభివాదం చేస్తూ పర్యటించారు. అనంతరం పావులూరు గ్రామంలో ప్రచారంలో భాగంగా ముందుగా పొలిమేర వీరాంజనేయ స్వామి ఆలయంలో పూజలు నిర్వహించిన అనంతరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ఓటర్లకు అభివాదం చేస్తూ మహిళలు, యువకులను పలకరిస్తూ తన పర్యటన కొనసాగించారు. పలు ప్రాంతాల్లో ఓటర్లను వైఎస్సార్ సీపీకి ఓటు వేయాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పర్చూరు శాసనసభకు తమ బిడ్డ యడం బాలాజీని, బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ బండారు ప్రభాకరరావు, జేసీఎస్ కన్వీనర్ మస్తాన్‌వలి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ బాలల పురస్కారాలకు దరఖాస్తులు

చినగంజాం: రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు బాపట్ల జిల్లాలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరచిన 5 నుంచి 18 ఏళ్లలోపు బాలల నుంచి కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశు సంక్షేమ శాఖ జాతీయ ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు బత్తుల పద్మావతి తెలిపారు. సామాజిక సేవ, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, ధైర్య సాహసాలు, పర్యావరణం, క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం, పెయింటింగ్, నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు మొదలైన వాటిలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్న భారత దేశానికి చెందిన ఆసక్తి గల బాలలు జూలై 31వ తేదీ లోపు వెబ్‌సైట్ హెచ్‌టీటీపీ/అవార్డ్స్ డాట్ జీవోవీ డాట్ ఇన్ ద్వారా దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా పంపించాలని సూచించారు.

అర్హుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు


మణికేశ్వరంలో ప్రచారం చేస్తున్న ఆదిలక్ష్మి, త్రివేణ్ కుమార్‌రెడ్డి.


మక్కెనవారిపాలెంలో పథకాలను వివరిస్తున్న సుష్మ


నార్నేవారిపాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నందిగం బేబిలత

- ఎన్నికల ప్రచారంలో హనిమిరెడ్డి కుటుంబ సభ్యులు

అద్దంకి/జే.పంగులూరు/అద్దంకి రూరల్: సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ముఖ్యమంత్రి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవాలని అద్దంకి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి ఆదిలక్ష్మీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని మణికేశ్వరం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ సంక్షేమ పథకాలు అందిన తీరును తెలుసుకున్నారు. అసెంబ్లీ అభ్యర్థిగా హనిమిరెడ్డి, ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షుడు జ్యోతి హనుమంతరావు, గ్రామ నాయకులు పాల్గొన్నారు. మండలంలోని తిమ్మాయపాలెం గ్రామంలో యువనాయకుడు త్రివేణ్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచార కార్యక్రమంలో నాయకులు గంగినేని సుబ్బారావు, వెంగలశెట్టి వెంకటేశ్వర్లు, బాటసారి, అంగలకుర్తి శ్రీనివారావు, ప్రభాకర్, చిరంజీవి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మన్నం శ్రీనివాసరావు, నర్రా రాఘవ, మోటుపల్లి రామయ్య, అడుసుమల్లి రామాంజనేయులు, గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలనలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు అద్దంకి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సతీమణి పానెం ఆదిలక్ష్మి, బాపట్ల ఎంపీ అభ్యర్థి నందిగం సురేష్ సతీమణి నందిగం బేబిలత అన్నారు. సోమవారం మండల పరిధిలోని రేణింగవరం గ్రామంలో ఆదిలక్ష్మి ఎన్నికల ప్రచారం చేయగా, నార్నేవారిపాలెం, తూర్పు తక్కెళ్లపాడు గ్రామాల్లో బేబిలత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి వద్ద వెళ్లి వారిని ఆప్యాయంగా పలకరిస్తూ, వారికి అందుతున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలను తెలుసుకుంటూ, ఈఎన్నికలలో ఫాన్ గుర్తుపై ఓటు వేసి హనిమిరెడ్డిని అత్యధిక ఓట్ల మోజార్టీతో గెలిపించాలని ఓటర్లు కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బట్రాజుల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్ చక్రవరం జ్యోతి, మండల కన్వీనర్ స్వయంపు హనుమంతరావు, మండల వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ బిజ్జం శ్రీనివాసరెడ్డి, రేణింగవరం గ్రామ సర్పంచ్ హరిప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ కాశి రెడ్డి, ఉపసర్పంచ్ రవి, నార్నేవారిపాలెం సర్పంక్ డేవిడ్‌రాజు, మండల ఎస్సీ సెల్ కన్వినర్ సందిపోగు రవిచంద్ర, మండల బీసీ సెల్ కన్వినర్ చక్రవరం భాస్కర్‌రాజు, రాయపాటి శ్రీను, తిరుమలరాజు, మేరి రత్నరాజు, తదితరులు పాల్గొన్నారు.

☛ సంతమాగులూరు మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ కైపు మహేష్‌రెడ్డి సతీమణి కైపు సుష్మ మక్కెనవారిపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఓటు అభ్యర్థించారు.

☛ అద్దంకి పట్టణం, 2వ వార్డులోని గరటయ్య కాలనీలో వైఎస్సార్ సీపీ నాయకుడు నరసింహారెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. హనిమిరెడ్డిని గెలిపిస్తే అద్దంకిని మరింత అభివృద్ధి చేస్తామని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు,మున్సిపల్ చైర్మన్,మున్సిపల్ వైస్ చైర్మన్లు, నాగులపాడు సొసైటీ అధ్యక్షుడు, బాపట్ల జిల్లా యువజన విభాగం కార్యదర్శి, పట్టణ పార్టీ కౌన్సిలర్స్, కో ఆప్షన్ సభ్యులు, కార్పొరేషన్ డైరెక్టర్లు, వార్డు ఇన్‌చార్జిలు, వివిధ హోదాల్లో ఉన్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటేనే అబద్ధాల ప్రచారం


చెరుకూరులో పూజలు చేస్తున్న యడం బాలాజీ సతీమణి యడం హరిత


వైఎస్సార్ సీపీలో చేరిన కడవకుదురు టీడీపీ నాయకులు


స్వర్ణలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎంపీపీ వాసుబాబు

- పర్చూరులో వైఎస్సార్ సీపీ శ్రేణుల జోరుగా ప్రచారం
- ప్రచారంలో బాలాజీ కుటుంబ సభ్యులు

స్వర్ణ (కారంచేడు)/చినగంజాం/యద్దనపూడి/మార్టూరు: తెలుగుదేశం పార్టీ అంటేనే అబద్ధాల ప్రచార పార్టీ అని వైఎస్సార్ సీపీ నాయకులు ఎద్దేవా చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పార్టీ శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈసారి నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ మంచి మెజార్టీతో గెలుపొంది, పర్చూరు గడ్డపై పార్టీ జెండాను ఎగురవేయడం ఖాయమని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. సోమవారం ఆయన మండలంలోని స్వర్ణ గ్రామంలో బాలాజీకి మద్దతుగా ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. మొదట ఆయన గ్రామ దేవత స్వర్ణమ్మ తల్లి వద్ద వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో కాపీని ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన స్థానిక నాయకులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మోటాని మధుసూదనరావు, ఎంపీపీసీ సభ్యులు కట్టా బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

☛ పర్చూరు మండలం చెరుకూరులో యడం బాలాజీ సతీమణి యడం హరిత, కుమార్తెలు శ్రీనిత్య, శ్రీనిధి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

☛ చినగంజాం మండలంలోని కడవకుదురు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం వైఎస్సార్ సీపీలో చేరారు. గ్రామ కన్వీనర్ సందు రవితేజ, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు ఆసోది బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో చీరాలలోని వైఎస్సార్ సీపీ క్యాంపు కార్యాలయంలో పర్చూరు వైఎస్సార్‌సీపీ అభ్యర్థి యడం బాలాజీ సమక్షంలో వారు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో తెలుగుదేశం ముస్లిం మైనార్టీ నాయకులు, బీసీ నాయకులు, ఓసీ నాయకులు పార్టీని వీడారు. వారికి అభ్యర్థి బాలాజీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

☛ పర్చూరు మండలంలోని బోడవాడ గ్రామం ఎస్సీ కాలనీలో కూరాకుల ఇస్సాక్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వైఎస్సార్‌సీపీ విజయం కోసం అందరూ ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో జంగా ఎలీషాబాబు, బందెల అభిషేక్, యద్దనపూడి రవికుమార్, బూసి మోరిసన్, కూరాకుల బలరాం, వనమా సన్ని తదితరులు పాల్గొన్నారు,

☛ కారంచేడు మండలం కుంకలమర్రు గ్రామంలో జువ్వా శివరాం ప్రసాద్ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకుడు యడం లక్ష్మీదీపక్ ప్రచారంలో పాల్గొని అసెంబ్లీ అభ్యర్థి యడం బాలాజీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

☛ మార్టూరు మండలం ముస్లిం కాలనీ ఎస్సీ కాలనీ, యాదవుల బజారులో సోమవారం రాత్రి యడం లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించి బాలాజీని గెలిపించాలని ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో సర్పంచ్ తాళ్లూరి లావణ్య, తాళ్లూరి కోటేశ్వరరావు, సాగిరెడ్డి శ్రీనివాస రెడ్డి, నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు కుంచెపు వీరాంజనేయులు, తయిదల శ్రీను, పూనూరు మేస్త్రి తదితరులు పాల్గొన్నారు

పర్చూరులో పోస్టల్ ఓటింగ్ కేంద్రం

పర్చూరు (చినగంజాం): పోలీసులు, ఎన్నికల విధులలో ఉన్న డ్రైవర్లు, వీడియో గ్రాఫర్లు, మైక్రో అబ్జర్వర్లు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ నిమిత్తం ఫారం-12 అర్జీలు దాఖలు పరచుకునేందుకు తహసీల్దార్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు పర్చూరు ఏఆర్‌ఓ సీహెచ్ సుబ్బయ్య తెలిపారు. 7, 8 తేదీల్లో తహసీల్దార్ కార్యాలయంలో రెండు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

